# మార్పులేని బ్రతుకు

నేను భోజనానికి కూర్చున్నాను. ఉద్యోగానికి వెళ్లడానికి వేళవుతోంది. శ్రీమతి కూడా ఇంట్లో లేదు. మా అమ్మాయి వచ్చి, ఎవరో ముసలామె నాకోసం వచ్చిందని చెప్పింది. ఎవరో చందాలకో, సహాయం కోసమో వస్తుంటారు. ఈ ముసలామె కూడా ఇబ్బందిలో వుండవచ్చుననుకున్నాను. నా జేబులో నున్న రూపాయో, రెండు రూపాయలో ఆమె కివ్వమన్నాను.

నా భోజనమైన తరువాత బట్టలు వేసుకొని హాలులోకి వచ్చాను. అప్పటికి కూడా ఆ ముసలావిడ వెళ్లిపోలేదు. బల్లమీద కూర్చుంది.

మా అమ్మాయిని పిలిచి కారణమడిగాను.

ఆమె శ్రీమతి కోసం వచ్చిందట.

సాయంకాలం ఇంటికి తిరిగి వచ్చిన తరువాత నా కళ్లనే నమ్మలేకపోయాను. పొద్దున్న వచ్చిన ముసలామె స్వేచ్ఛగా ఇంట్లో తిరుగుతున్నది. శ్రీమతి కావలసినవి అందిస్తుంటే ఆమె వండు తున్నది.

నాకు చాలా కోపం వచ్చింది. నా భార్యను గదిలోకి పిలిచి ఆ ముసలామెకా ఉద్యోగం ఎవరిచ్చారని అడిగాను.

"నేనే ఆమెను పిలిచాను. పండుగరోజులు. ఇంటి నిండా పిల్లలు, మనుమలు. వంట వండడానికి నాకు శక్తి చాలకుండా పోతున్నది. సామానులందిస్తే ఆమె వండి

ఘండికోట బ్రహ్మాజీరావు

పడేస్తానన్నారు'' అంది శ్రీమతి.

"మరెవరూ నీకు వంటకు దొరకలేదా? ఈ ముసలామెను ఇబ్బంది పెట్టడం ఏమైనా బాగుందా?'' అన్నాను నేను.

"అదా మీ అనుమానం. ముసలామెకు డెబ్బైయేళ్లన్న మాట వాస్తవమే. పురుళ్ళా, పుణ్యాలా? ఆమెకు పళ్లన్నీ దిట్టంగానేవున్నాయి. మూడో ఏటే పెళ్ల యిందట. అయిదో ఏటే మొగుడు పోయాడట! వున్నవాళ్లందరూ కాదంటే ఆమె ఇలా వంట వండు కుంటూ బతుకుతున్నది. ఆమె రోజు కోపూట మాత్రమే భోజనం చేస్తుంది. రాత్రికి ఏ నీళ్ళో, మజ్జిగో తాగి పడుకుంటుంది. ఈ పండుగలలో సాయం చేసి పెడితే తరువాత సంగతి ఆలోచించవచ్చు'' అంది శ్రీమతి.

అయినా ఆ ముసలామెను కష్టపెట్టడం నాకు మనస్కరించలేదు.

ఆ ముసలామె వండిపెడుతున్నది. పేరు మోసిన లాయరుగారింట చాలా కాలం పని చేసిందట. ఆమెకు డబ్బుకు కూడా లోటు లేదు. బాంకిలో ఆమె డబ్బే



చాలా వుందట.

మరి ఆమె కెందుకీ ఉద్యోగం?

ఇంట్లో కొత్తావిడొకరు వండిపెడుతున్నట్లు కూడా మరచిపోయాము. ఆమె ఉదయమే లేస్తుంది. స్నానం చేసి వంటకు తయారవుతుంది. అప్పుడప్పుడు కాఫీలు పెట్టి ఇస్తుంది. రాత్రి పూట ఫలహారం కూడా తయారు చేస్తున్నది. వంటలు బాగానే వున్నాయి. భోజనా లయిన తరువాత టి.వి. దగ్గర కూర్చుంటుంది. మధ్యాహ్నం పూట వంటపిల్లను తీసినట్లు, సాయంకాలం వంట లేనప్పుడు పిల్లలకు కథలు చెప్పినట్లు ఆమె కాలం గడుపుతుంది.

ఒకరోజు మధ్యాహ్నం, ఏదో పనిమీద ఇంటికి రావలసి వచ్చింది. శ్రీమతి నిద్రపోతున్నది. హాలు పక్కనున్న గదిలోంచి మాటలు వినిపిస్తున్నవి. ముసలావిడ ఎవరితోనో మాట్లాడుతున్నది.

"ఒసే కన్నతల్లీ, ఏదో మంచివాళ్లింట పడ్డానే. నీకూ చింతా లేదు. శక్తి వున్న మేరకు వండుతున్నాను. మిగిలినది వాళ్ళే చూసుకుంటున్నారు. అన్నిటికన్నా గొప్ప విశేషమేమిటంటే, పిల్లలందరూ నా చుట్టూ మూగుతారు. నా కథలు విని ఒకటే నవ్వుతారు. వంటపిల్ల సంగతి మరీ చెప్పనక్కరలేదే! నన్ను చూడగానే చేతులు చాస్తుందే!''



ఆ ముసలామె తన ఖువసులోని కష్టాలు, సుఖాలు వచ్చిన ఆవిడతో చెప్పకుంటువ్నది. వంటరిగా బతుకు నీదుస్తున్న ముసలామెమనసు మూలలలో దాగిన చిన్న కోరికలు, వెరిగిపోని బాధలు తెలుసుకున్న తరువాత నా మనసు కలత బారింది.

దీపావళి ఇంకా నాలుగు రోజులే వుంది. ఇల్లు సందడిగా వుంది. సాయంకాలం, వేళుండ గానే ఇంటికి వచ్చి హాలులో కూచోని కాఫీ తాగుతున్నాను.

''బాబుగారూ! పెలవిప్పించండి. వెళ్తున్నాను''

ముసిలామె నా ఎదుట వంగిన శరీరంతో నిలబడి కళ్ల నుంచి జారిన రెండు నీటి బొట్లు తుడుచుకుంది. మరేమీ మాట్లాకుండా వెళ్ళిపోయింది.

నా కేమీ అర్థం కాలేదు.

శ్రీమతి దగ్గిరికి విసురుగా నడిచాను.

''ముసలామె నెందుకు పంపించావు?''

''దానికి కారణాలున్నాయి'' అంది శ్రీమతి.

''లక్ష కారణాలుండవచ్చు. ఈ రెండు రోజులూ, పడుగయివ తరువాత ఆమెను పంపించి వేయ వచ్చుకదా!''

''ఆమె వండలేక పోతున్నది.''

''మీరు వండి ఆమెకు పెట్టవలసింది. పండుగ రోజులలో ముసలామెను నడివీథిలోకి నడిపించావు''

''అంతే మరి!''

ముసలామెను పంపించి వేయడానికి కారణాలు ఏముంటాయి? ఆమె దుబారా చేస్తున్నదని, గిన్నెలు కాళ్లమీద పడేసుకుంటువ్నదని, మూనె వంపేసిందని... ఇలాంటివి ఎన్నో, ఎన్నో....

నా మనసు చాలా బాధపడింది.

ఆమె ఎక్కడికి పోతుంది?

అదో నరకం. ఆ ఇంట్లో పిచ్చిదొకర్తే అరుస్తూ వుంటుంది. వీథిఅరుగుమీద దోమలు. కాలువకంపు. వర్షానికి, చలికి చాటులేదు. అక్కడే పడక.

కాని, వాటికి కూడా ఆమె విచారించలేదు.

మా ఇంటి పిల్లలు ఆమెను 'నూమ్మా!' అని పిలుస్తారు.

దీపావళి పండుగకు వాళ్ళందరినీ దీవించ తలంటుతా నంది.

పిల్లలకు మంచి మంచి కథలు చెప్తానంది.

చంటి పిల్లలకు బొమ్మ కొని తెస్తానంది.

కానీ, అవన్నీ కలగానే నిలిచిపోయాయి.

ఆమెకు నిజంగా మిగిలినది మార్పులేని బతుకు మాత్రమే!

